సాక్షి
SAKSHI TELUGU DAILY

20th June, 2019



# విద్యార్థికి వ్యక్తిత్వ వికాసం ప్రధానం

- ఐఐటీ డైరెక్టర్ ఆర్‌వీ రాజ్‌కుమార్

**భువనేశ్వర్:** మేధావంతులైన విద్యార్థులు విశేష సంఖ్యలో ఐఐటీ వంటి చదువులకు అర్హత సాధిస్తున్నారు. ఈ వర్గపు యువతలో వ్యక్తిత్వ వికాసానికి వన్నె తెచ్చే రీతిలో స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) అహర్నిశలు కృషి చేస్తుందని డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్. వి. రాజకుమార్ తెలిపారు. ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల కోసం ఐఐటీ క్యాంపస్‌లో బహిరంగ పరిచయ వేదిక నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమం ఏర్పాటైంది. స్థానిక ఐఐటీ విద్యా విభాగం డీన్ ప్రొఫెసర్ పి.కె.సాహు, జేఈఈ సెల్ అధ్యక్షుడు డాక్టర్ సి.భమిడిపాటి, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వి.ఆర్. పెద్ది రెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఐఐటీ విద్యారంగం 3 తరాలుగా విస్తరించింది. వ్యక్తిత్వ ఆవిష్కరణలో ఈ విద్యాభ్యాసం ఎంతగానో దోహదపడుతుంది. ప్రపంచ శ్రేణి విద్యాబోధనకు స్థానిక ఐఐటీ సకల సదుపాయాలు కలిగి ఉందని డైరెక్టర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఐఐటీ ఉన్నత విద్యాభ్యాసం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సహాయక పథకాల్ని ప్రవేశ పెట్టాయి. ఈ సదుపాయాలు వర్ధమాన విద్యార్థులకు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. కేంద్ర మానవ వనరుల విభాగం ప్రవేశపెట్టిన విద్యా లక్ష్మి, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కళింగ శిక్ష్యా సాథీ యోజన పథకాల్ని విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని కార్యక్రమంలో వక్తలు కొత్త విద్యార్థుల్ని ప్రోత్సహించారు. ఐఐటీ కోర్సులు, అనుబంధ సంస్థల్లో సదుపాయాలు, ఆర్థిక సహాయం, భావి పురోగతి వగైరా శీర్షికలతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఔత్సాహిక విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పాలుపంచుకున్నారు.



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఆర్.వి. రాజకుమార్



కార్యక్రమంలో పాల్గొన్న ఔత్సాహిక విద్యార్థులు

సాక్షి SAKSHI TELUGU DAILY
Wed, 19 June 2019
https://epaper.sakshi.com/c/40535092